విద్యతో పాటుగా విలువలను, నైపుణ్యాలను పెంపొందించండి

మోటివేషనల్ స్పీకర్ బూరాడ శివకృష్ణ

విశాలాంధ్ర-రాజాం : ప్రతీ విద్యా సంస్థ విద్యార్థులకు విద్యతో పాటుగా వారిలో ఉన్న నైపుణ్యాలను గుర్తించి వాటిని మరింత మెరుగుపరిచి వారిని ప్రతిభా వంతులుగా తీర్చిదిద్దాలని, అలాగే అన్నింటికంటే ముఖ్యంగా నైతికవిలువలను బోధించాలని, విద్యార్థులను బాధ్యత కల్గిన పౌరులుగా తీర్చిదిద్దాలని మోటివేషనల్ స్పీకర్ బూరాడ శివకృష్ణ తెలియచేశారు. సమాజంలో జరిగే ప్రతీ అరచకానికి మూల కారణం విలువలు లేకపోవడమే కాబట్టి బాల్యం నుండి నైతికవిలువలు నేర్పిస్తే విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా మంచి మార్గంలో నడుస్తారు కాబట్టి సమాజంలో జరిగే అరాచకాలను అరికట్టవచ్చు. కావున అత్యుత్తమ సమాజ నిర్మాణంలో తల్లిదండ్రులు గురువులు పెద్దలు బాధ్యతతో కృషి చేయాలని వినయపూర్వకంగా కోరుకున్నారు.

ప్రమాణికతకు ప్రతీక విశాలాంధ్ర పత్రిక

ఎస్టీ కమిషన్ ఛైర్మన్ డా॥ డీవీజీ శంకరరావు

విశాలాంధ్ర-విజయనగరం : ప్రామాణికత నిబద్ధతకు విశాలాంధ్ర పత్రిక ప్రతీకగా నిలుస్తుందనీ రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకర రావు అన్నారు. విశాలాంధ్ర పత్రిక 72వ వార్షికోత్సవ వేడుకలను విజయ నగరం విశాలాంధ్ర కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ డివిజి శంకరరావు కేక్ ను కట్‌చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విశాలాంధ్ర తో తనకు విడదీయని లేని అనుబంధం వుందని తెలిపారు. విద్యార్థి దశ నుంచి తనకు పత్రికలు, సాహిత్యం చదివే అలవాటు వుండేదన్నారు. విశాల దృక్పథం, ప్రగతిశీల భావన అలవడేందుకు పుస్తక పఠనంతో పాటు పత్రికలు చదవడం ఉపకరిస్తాయన్నారు. విశాలాంధ్ర పత్రిక ప్రజాభిప్రాయాన్ని ప్రతిబింబిస్తుందన్నారు. సామాజిక చైతన్యం, మూఢ నమ్మకాలపై అవగాహన కలిగిస్తూ, గిరిజన బడుగు బలహీన వర్గాలకు అండగా వుంటోందన్నారు. పత్రికారంగం రాజకీయ పార్టీలకు కొమ్ముకాయకుండా సామాజిక ప్రయోజనానికి దోహదపడాలని ఆకాంక్షించారు. విశాలాంధ్ర త్వరలో విశాఖ ఎడిషన్ ప్రారంభించుకోవడం సంతోషదాయకమన్నారు. విజయవాడ ఎడిషన్ తో ప్రారంభంమైన విశాలాంధ్రకు బలమైన నెట్ వర్క్ పాత్రికేయులు వున్నారన్నారు. విశాలాంధ్ర విజ్ఞాన సమితి సభ్యులు పి కామేశ్వరరావు తో మంచి అనుబంధం వుందని చెపుతూ 2019లో సిపిఐ అభ్యర్థి గా పాలకొండ నుంచి పోటీచేసిన సందర్భాన్ని గుర్తుచేసుకున్నారు. సిపిఐ నాయకులు కామేశ్వరరావు నరసింహులు ఎంతో సహకారించేరని తెలిపారు. సాహితీరంగానికి విశాలాంధ్ర ఎంతో సేవలందిస్తోందన్నారు. విశిష్ట అతిథి విశాలాంధ్ర విజ్ఞాన సమితి సభ్యులు పి కామేశ్వరరావు మాట్లాడుతూ 1952లో ప్రారంభమైన పత్రిక వెనుక దాసరి చంద్ర రాజేశ్వరరావు వంటి వారెందరి కృషో వుందన్నారు.తెలుగు రాష్ట్రాల్లోఎందరో పాత్రికేయులను తయారు చేసిన ఏకైక పత్రిక విశాలాంధ్ర పత్రికని కామేశ్వర రావు తెలిపారు. 1970 నుంచి 74 కాలంలో విశాలాంధ్రలో పాత్రికేయునిగా పనిచేసినప్పటి అనుభవాలను పంచుకున్నారు. మహాకవి శ్రీశ్రీ విశాలాంధ్ర లో వుండేవారన్నారు. ఆయన కవిత్వాన్ని ప్రజలకు విశాలాంధ్ర అందించిందని తెలిపారు. అలాగే చాసో కథలు, సాహిత్యం, గురజాడ రచనలతో పాటు గంటేడ గౌరినాయుడు వంటి వారెందరి సాహిత్యాన్నో ప్రజలకు అందిస్తోందన్నారు. పత్రిక ఆర్థికంగా బలహీనంగా వున్నా, ప్రజల మద్దతు వుందన్నారు. విశాఖలో ప్రింటింగ్ ప్రెస్ ఏర్పాటు చేసుకుంటున్నామని తెలిపారు. ప్రత్యేక అతిథి సమాచార శాఖ సహాయ సంచాలకులు డి రమేష్ మాట్లాడుతూ విశాలాంధ్ర పత్రిక సాహిత్యానికి పెద్ద పీట వేస్తోందన్నారు. విశాలాంధ్ర విజ్ఞాన సమితి ,బుక్ హౌస్ ఎంతో భాషా ,సాహితీ సేవ లందిస్తున్నాయన్నారు. తెలుగు భాషా సాహితీ వేత్తలకు విశాలాంధ్ర తో విడదీయలేని అనుబంధం వుందని చెప్పారు. 72 ఏళ్ల పాటు ఎన్నో ప్రజా ఉద్య మాలకు విశాలాంధ్ర ప్రత్యక్ష సాక్షి గా వుందని తెలిపారు. గౌరవ అతిథి విశాలాంధ్ర విశాఖపట్నం బ్రాంచ్ మేనేజర్ ఎస్ నరసింహులు మాట్లాడుతూ ఎంతోమంది కృషి తో అనేక ఒడిదుడులను తట్టుకుని విశాలాంధ్ర 72 వసంతాలు పూర్తి చేసుకుని విజయవంతంగా నడుస్తోందన్నారు. ప్రారంభంలో నవతరం ప్రజాశక్తి పేరిట వచ్చిప పత్రిక ప్రభుత్వం నిషేధం తరువాత 1952 జూన్ 22న విశాలాంధ్ర గా ప్రజల ముందుకొచ్చిందన్నారు. చండ్ర రాజేశ్వరరావు చండ్రం తదితర వామ పక్ష నేతల భావాలతో ప్రజల.పత్రికగా పేరొందిందన్నారు. కరోనా సమయంలో ఇబ్బందికర పరిస్థితిని తట్టుకుందన్నారు. వ్యాపార దృక్పథం లేకుండా, అక్రమాలు వెలికి ప్రజల పక్షాన పనిచేసే ప్రజల పత్రికగా పేరొందిందని చెప్పారు.ఆత్మీయ అతిథి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రొంగలి పోతన్న మాట్లాడుతూ ఫోర్త్ ఎస్టేట్ దేశాభివృద్ధిలో కీలక పాత్రవహిస్తుందన్నారు. పత్రికా రంగానికి రాజ్యాంగం సమున్నత స్థానమిచ్చిందని పేర్కొన్నారు. మిగిలిన మూడు రంగాలు పక్కదోవ పట్టినప్పుడు ఫోర్త్ ఎస్టేట్ వాటిని దోవన పెట్టేందుకు కృషి చేస్తుందన్నారు.ఎస్ జె అక్బర్, రామస్వామి వంటి గొప్ప సంపాదకులు దేశ ప్రధానులను సైతం ప్రశ్నించిన తీరు పత్రికా రంగ ప్రాముఖ్యత ను చెపుతుందన్నారు. విశాలాంధ్ర విజయం వెనుక ఎందరో త్యాగధనులు , కార్మికుల కృషి వుందన్నారు. స్వాతంత్ర్య సమర యోధులు జీవితాలను త్యాగం చేసి విశాలాంధ్ర పత్రికను ముందుకు నడిపించారన్నారు. పేదల కష్టాలను వెలుగులోకి తీసుకువచ్చి సమస్య ల పరిష్కారానికి విశాలాంధ్ర పత్రిక కృషి చేస్తోందన్నారు. విజ్ఞాన సమితి సభ్యులు పి కామేశ్వరరావుతో తనకు మంచి అనుబంధం వుందని గుర్తు చేసుకున్నారు. విశాలాంధ్ర విజయనగరం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ బి.నాగేంద్ర ప్రసాద్ అధ్యక్షత న జరిగిన కార్యక్రమంలో మండల విలేకరులు,సిపిఐ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు. సీనియర్ రిపోర్టర్ ఎస్ సన్యాశిరావు మాట్లాడుతూ విశాలాంధ్ర 72వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

గిరిజన విశ్వవిద్యాలయాన్ని కొత్తవలసలోనే తిరిగి ఏర్పాటు చేయాలి

కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుకి ఎమ్మెల్యే లలిత కుమారి వినతి

విశాలాంధ్ర -శృంగ వరపు కోట: /వేపాడ : శృంగవరపుకోట నియోజకవర్గ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి అసెంబ్లీ ఆవరణ లో కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుని శనివారం కలిసి కొత్తవలసలో మళ్ళీ గిరిజన యూనివర్సిటీ ఏర్పాటుపై వినతిపత్రం అందజేశారు. కేంద్రమంత్రికి ఎమ్మెల్యే లలితకుమారి అందజేసిన వినతి పత్రంలో కొత్తవలస మండలం, రెల్లి గ్రామంలో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటుకై తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే భూములు కొనుగోలు చేసి యూనివర్సిటీ చుట్టూ ప్రహారీగోడ నిర్మాణాన్ని కూడా పూర్తి చేశారన్నారు. అనంతరం వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే గిరిజన యూనివర్సిటీని పార్వతీపురం మన్యం జిల్లాకి తరలించడం జరిగిందని పేర్కొన్నారు. ఇతర ప్రాంతానికి తరలించిన గిరిజన విశ్వవిద్యాలయాన్ని మళ్ళీ శృంగవరపుకోట నియోజకవర్గం కొత్తవలస మండలంలో ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుని మా ప్రాంత అభివృద్ధికి పాటుపడాలని కేంద్రమంత్రికి ఇచ్చిన వినతిపత్రంలో కోరారు. ఇదే విషయాన్ని అసెంబ్లీలో ముఖ్య మంత్రి చంద్ర బాబు నాయుడు దృష్టికి కూడా ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో చింతలపాలెం సర్పంచ్ మాకెన నవీన్ పాత్రుడు, వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ కొట్యాన విజయ్‌కుమార్, ఐటీడీపీ రాష్ట్ర కార్యదర్శి చీపురుపల్లి సాగర్ కళ్యాణ్, యూనిట్ ఇంచార్జ్ గండి శ్రీరామ్ మూర్తి, గొంప దుర్గా ఉమేష్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా అభయాంజనేయ 5వ వార్షికోత్సవం

భారీ అన్న సమారాధనలో వందలాది మంది భక్తులు

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని వీలుపర్తి గ్రామంలో వెలసిన శ్రీ అభయాంజనేయ 5వ వార్షికోత్సవం ఆలయ కమిటీ సభ్యులు గోకేడ నాగభూషణం, గోకాడ అచ్చం నాయుడు సారథ్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం ఉదయం నుంచి గ్రామస్తులు స్వామివారికి ధూప దీప నైవేద్యాలతో మొక్కులు చెల్లించుకోగా గోకేడ అచ్చం నాయుడు, గోకాడ గణేష్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటల నుంచి ఆలయ ప్రాంగణంలో భారీ అన్న సమారాధన నిర్వహించిగా వందలాది మంది భక్తులు పాల్గొని ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో వ్యాపాడ మండల ప్రధాన కార్యదర్శి కొట్యాడ రమణమూర్తి, ఎల్ కోట మాజీ జెడ్పిటిసి కరేడ్ల ఈశ్వర రావు, ఎల్‌కోట మండల పార్టీ అధ్యక్షుడు సి.హెచ్ మల్లు నాయుడు, శానాపతి అప్పారావు, కోప్పల అప్పారావు,ఏదువాక మహేష్ జోగారావు ఆలయ కమిటీ సభ్యులు గోకేడ గణేష్ సాయి, గ్రామ పెద్దలు గ్రామస్తులు పాల్గొని అభయాంజనేయ స్వామివారి వార్షికోత్సవము విజయవంతం చేశారు.

వాసవీ క్లబ్ ఉదయాస్తమాన సేవలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : సంవత్సరంలో ఒకరోజు సూర్యోదయం నుండి సూర్యుడు అస్తమించే వరకు పూర్తిగా సమాజ సేవలు చేయాలని వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ అదనపు కోశాధికారి కాల్వ హరికృష్ణ పిలుపు నిచ్చారు. అందులో భాగంగా శనివారం వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవాలయం ప్రాంగణంలో జరిగిన సమావేశంలో కాల్వ హరికృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజసేవ కోసం ఉద్భవించిన క్లబ్ వాసవీ క్లబ్ అని చెప్పారు. ప్రతి సభ్యుడు సేవే పరమావధిగా పనిచేస్తూ, నిరంతరం సమాజ సేవ చేయుటకు సిద్ధంగా ఉండాలని, అందుకు తగిన ప్రణాళికలు ఇంటర్నేషనల్ క్లబ్ నుండి వస్తాయని అన్నారు. వాసవీ క్లబ్-విజయనగరం మరియు వనిత విజయం సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో రీజియన్ చైర్మన్ మురళీకృష్ణ పర్యవేక్షణలో పేద వర్తకులకు గొడుగులు, అంధ విద్యార్థులకు స్టిక్స్, వీధి వ్యాపారులకు తోపుడు బళ్లు, హాయగ్రీవ పాఠశాల విద్యార్థులకు పెన్నులు, పెన్సిళ్లు, చాక్లెట్లు, నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ట్రాఫిక్ పోలీసులకు రేడియం జాకెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవీ క్లబ్ అధ్యక్షుడు చెన్నా బుచ్చి జనార్ధనరావు, కార్యదర్శి కట్టమూరి రత్నారావు, కోశాధికారి విజ్జపు విజయ్ కుమార్, సహ కోశాధికారి విన్నకోట రమేష్, గుంపిన ఇందిర, వాసవీ వనిత విజయం అధ్యక్షురాలు పి.ప్రభావతి,కందుల సంతోష్, రీజియన్ సెక్రెటరీ సముద్రాల నాగరాజు,ఏ.వి.ఎస్.కుమార్, గూడూరు నరసింగరావు, గుంపిన నారాయణ రావు,ఏడుకొండలు, మండవిల్లి వెంకటరాజు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు సబ్సిడీపై వరి విత్తనాల పంపిణీ



విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని సింగరాయి సచివాలయం పరిధిలోని రైతు భరోసా కేంద్రంలో శనివారం రైతులకు సబ్సిడీపై వరి విత్తనాలు పంపిణీ చేయడం జరిగిందని రైతు భరోసా కేంద్రం వ్యవసాయ శాఖ అసిస్టెంట్ కోమలి తెలిపారు.వరి విత్తనాలు కావలసిన రైతులు రైతు భరోసా కేంద్రంను సంప్రదించి వరి విత్తనాలు పొందాలని అలాగే ప్రభుత్వ అందిస్తున్న రాయితీని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో సింగరాయి టిడిపి సీనియర్ నాయకుడు నిరుజోగి అమ్మ తల్లి నాయుడు, హరిపాలెం మాజీ ఎంపీటీసీ దుల్ల వెంకటరమణ, జగ్గయ్యపేట టిడిపి నాయకులు నాగిరెడ్డి ముత్యాల నాయుడు, వంటాకు త్రినాదు, రైతులు గేదెల అవతారం తదితరులు పాల్గొన్నారు.

పెయింటర్ ఆత్మహత్య

విశాలాంధ్ర-శృంగవరపుకోట : ఎస్.కోట మండలం, ధర్మవరం గ్రామంలో పాగాటి అజయ్ కుమార్ (32) ఇంట్లో ఫ్యాన్ కొక్కేనికి ఉరి వేసుకుని శనివారం ఉదయం ఆత్మహత్య చేసుకున్నాడు. ఈయన పెయింటింగ్ పనులు చేసుకుని కుటుంబంతో జీవనం సాగిస్తున్నాడు. మద్యానికి బానిస కావడం, అప్పులు చేస్తుండటంతో భార్య రమాదేవి మందలిస్తోందని ఆగ్రహంతో ఉరి వేసుకున్నాడని పోలీసులు చెబుతున్నారు. మృతుని భార్య రమాదేవి ఫిర్యాదు మేరకు హెచ్సీ ఓజీ ప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతునికి నాలుగు సంవత్సరాల కుమార్తె కూడా ఉన్నట్లు స్థానికులు వెల్లడించారు.

పోలీసు స్కూలు విద్యార్థులకు అందుబాటులో శారద కళావేదిక

జిల్లా ఎస్పీ దీపిక

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : విజయనగరం పట్టణం కంటోన్మెంట్ లోని పోలీసు సంక్షేమ పాఠశాలలో శారద మెటల్స్, అల్లాయిస్ కంపెనీ వారి సౌజన్యంతో నూతనంగా నిర్మించిన శారద కళా వేదిక"ను జిల్లా ఎస్పీ ఎం.దీపిక ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎం.దీపిక మాట్లాడుతూ-పోలీసు సంక్షేమ ఆంగ్ల పాఠశాల క్రమంగా వృద్ధి చెందుతుందని, ఇప్పటికే అనేక సౌకర్యాలతో కార్పొరేట్ స్కూల్స్ కు దీటుగా, ఉన్నత విద్యను, క్రమశిక్షణను తక్కువ ఫీజులతో అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. కొత్తవలసకు చెందిన శారద మెటల్స్ అండ్ అల్లాయిస్ కంపెనీవారు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, పోలీసు సంక్షేమ పాఠశాలలో కళా వేదికను నిర్మించేందుకు ముందుకు వచ్చి, నిర్మాణం పూర్తి చేయడం అభినందనీయమన్నారు. ఇకపై పాఠశాలలో ఏ సాంస్కృతిక కార్యక్రమాలు జరిగినా, క్రీడా పోటీలు జరిగినా, బహుమతి ప్రధానోత్సవం జరిగినా "శారద కళా వేదిక" చక్కగా వినియోగపడనున్నదని జిల్లా ఎస్పీఎం.దీపిక అన్నారు. శారద మెటల్స్ అండ్ అల్లాయిస్ కంపెనీ సీనియర్ జి.ఎం. ప్రభాత్ మోహన్ మాట్లాడుతూ - తమ కంపెనీ తరుపున సేవా కార్యక్రమాలు చేపట్టే క్రమంలో ఎక్కువగా విద్యార్థుల భవిష్యత్తునే దృష్టిలో పెట్టుకుంటామన్నారు.ఇందులో భాగంగా ఈసారి పోలీసు సంక్షేమ పాఠశాలను ఎంపిక చేసుకొని, కళా వేదిక నిర్మాణ చేపట్టామన్నారు. అనంతరం, కంపెనీ యాజమాన్యం పాఠశాల విద్యార్థులకు పెన్సిల్స్, కేకులను జిల్లా ఎస్పీ ఎం.దీపిక చేతుల మీదుగా పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ అదనపు ఎస్పీ ఎం.ఎం. సోల్మన్, ఎఆర్ డిఎస్పీ యూనివర్స్, శారద మెటల్స్ అండ్ అల్లాయిస్ కంపెనీకి చెందిన సీనియర్ జి.ఎం.(హెచ్‌ఆర్) ప్రభాత్ మోహన్, సీనియర్ జి.ఎం. (సివిల్) విజయ భాస్కర్, డిజిఎం (హెచ్‌ఆర్) హెచ్. సన్యాసిరావు, ఎస్బీ సిఐ కే.కే.వి.విజయనాథ్, ఆర్ఐలు ఎన్. గోపాల నాయుడు, ఆర్.రమేష్ కుమార్, భగవాన్, వెల్ఫేర్ ఆర్ఎస్ఐ వర ప్రసాద్, ఎస్సై అశోక్ కుమార్ పాఠశాల ప్రిన్సిపాల్ పి.సంధ్య, పలువురు ఆర్ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నగరాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలి

మేయర్ విజయలక్ష్మి

విశాలాంధ్ర -విజయనగరం టౌన్ : నగరాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని మేయర్ విజయలక్ష్మి పేర్కొన్నారు. శనివారం నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో మేయర్ విజయలక్ష్మి అధ్యక్షతన సాధారణ, అత్యవసర సమావేశాలు జరి గాయి. సాధారణ సమావేశంలో పొందుపరిచిన 14 అంశాలకు, అత్యవసర సమావేశంలో పొందుపరిచిన 6 అంశాలకు సభ్యులు ఆమోదం తెలిపారు. సమావేశం అనంతరం మేయరు విజయలక్ష్మి మాట్లాడుతూ అందరి సమిష్టి కృషితో నగరాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుదామని అన్నారు. అధికారులు సమదృష్టితో ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. తాగునీటి సమస్య లేకుండా గత ఐదేళ్లుగా నిరంతరాయంగా రోజు విడిచి రోజు మంచినీటి పంపిణీ జరుగుతుందన్నారు. ఇప్పటికే 11 వాటర్ ట్యాంకులను నిర్మించి తాగునీటి సమస్య లేకుండా చేశామన్నారు. వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, వీధి కుక్కలకు వ్యాక్సినేషన్ సమయంలో సరైన సమాచారం అందించాలని, నీటి పంపిణీలో కొన్ని ప్రాంతాలలో రంగు మారిన నీరు వస్తుందని, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. ఈ సమావేశంలో కమిషనర్ ఎం ఎం నాయుడు, సహాయ కమిషనర్ సిహెచ్ తిరుమలరావు, డిప్యూటీ మేయర్ ముచ్చు లయా యాదవ్, ఫ్లోర్ లీడర్ ఎస్ వి వి రాజేష్, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, వివిద విభాగాల అధికారులు పాల్గొన్నారు.

బాలికలు పౌష్టికాహారం తీసుకోవాలి

అంగన్వాడి సూపర్వైజర్ సూర్యకళ

విశాలాంధ్ర-రామభద్రపురం: బాలికలందరూ మంచి పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉండవచ్చని రామభద్రపురం సెక్టార్ అంగన్వాడి సూపర్వైజర్ సూర్య కళ అన్నారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్లో జూమ్ మీటింగ్లో పాల్గొని మాట్లాడారు. బాలికలందరూ బాగా చదువుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. 18 సంవత్సరాలు దాటిన తర్వాత వివాహం చేసుకోవాలని అన్నారు. బాల్య వివాహాలు చేసుకోవడం వలన తల్లికి బిడ్డకి అనేక సమస్యలు తలెత్తుతాయని అన్నారు. ఆరోగ్యం కూడా పాడవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ హెడ్మాస్టర్ కామేశ్వరరావు, డ్రిల్ మాస్టర్ శ్రీదేవి, అంగన్వాడి కార్యకర్త లక్ష్మి పలువురు విద్యార్థినిలు పాల్గొన్నారు.

పూరి జగన్నాథునికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : ఎస్.కోట మండల కేంద్రంలోని వేణుగోపాలస్వామి ఆలయంలో ఆలయ పూజారిని దేవి ఆధ్వర్యంలో పూరి జగన్నాథునికి పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్నాథ, బలరామ, సుభద్రలకు భక్తులు అభిషేకాలు చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వార్ల తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

సన్నిబాబు మృతి కమ్యూనిస్టు పార్టీకి తీరనిలోటు

సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామేశ్వరరావు

సిపిఐ జెండా కప్పి ఘననివాళి

సన్నిబాబు ఆశయాలను కొనసాగిస్తామని నేతలు వెల్లడి

విశాలాంధ్ర -నెల్లిమర్ల: సన్నిబాబు మృతి కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.కామేశ్వరరావు పేర్కొన్నారు. సిపిఐ నెల్లిమర్ల నియోజకవర్గ కార్యదర్శి తాళాడ సన్నిబాబు బౌతికాయానికి సిపిఐ తరుపున జరజాపుపేటలో శనివారం ఘననివాళి అర్పించారు. తాళాడ సన్నిబాబు గుండెపోటుతో శుక్రవారం రాత్రి 9 గంటలకు విజయనగరం ఓ ప్రయివేటు ఆసుపత్రిలో మృతిచెందారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి కామేశ్వరరావు, ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ, జిల్లా సహాయ కార్యదర్శి బుగత అశోక్, ఎఐటియుసి జిల్లా నాయకులు రంగరాజు, నాయకులు అల మండ అనంతరావు, సిపిఐ మండల కార్యదర్శి మొయిద పాపారావు సన్నిబాబు మృతదేహంపై సిపిఐ జెండా కప్పి ఘన నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా కామేశ్వరరావు మాట్లాడుతూ సిద్ధాంతాలు లక్ష్యాలు కోసం పోరాడానికి ప్రజ లను సిద్ధంచేయడంలో సన్నిబాబు పాత్ర ఎనలేనిదని చెప్పారు. విజయనగరంలో మూడంతస్తుల సిపిఐ భవన నిర్మాణం, ఉమ్మడి విజయనగరం జిల్లాలో పార్టీ నిర్మాణం, కార్మికోద్యమ నిర్మాణంలో సన్నిబాబు పాత్ర ఉందని చెప్పారు. ఆయన కుటుంబ సభ్యులకు సిపిఐ రాష్ట్ర పార్టీ తరుపున ప్రగాఢ సానుభూతి తెలిపారు. సన్నిబాబు ఆశయాలను కొనసాగించడానికి ఆయన కుటుంబ సభ్యులు పార్టీ జెండా పట్టుకోవడానికి ముందుకు రావాలని కోరారు. జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ మాట్లాడుతూ సన్నిబాబు నెల్లిమర్ల నియోజక వర్గంలో ఏ చిన్న సమస్య వచ్చినా ఉన్నతాధికారులకు నివేదించి పరిష్కారానికి కృషి చేసేవారని ఆయన మరణం కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటని చెప్పారు. సన్నిబాబు ఆశయాలను కొనసాగిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు సన్నిబాబు అంతిమయాత్రలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పూర్వ ఇష్టా జిల్లా కార్యదర్శి కాళ్ల సన్యాసిరావు, సిపిఎం నాయకులు కిల్లంపల్లి రామారావు, సుంకరి సన్యాసిరావు, కాళ్ల రాజశేఖర్ పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ నివాళి

తాళాడ సన్నిబాబు మృతదేహాన్ని మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పల నాయుడు సందర్శించి ఘన నివాళ్లర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట వైస్ చైర్మన్ సముద్రపు రామారావు తదితరులు ఉన్నారు.

సమిష్టి కృషితో ఎన్నికల నిర్వహణ విజయవంతం : ఆర్డీఓ సాయిశ్రీ

విశాలాంధ్ర-బొబ్బిలి : ఎన్నికల నిర్వహణలో భాగ స్వామ్యమైన అధికారులు, పోలీస్ సిబ్బంది, ఎన్నికల సిబ్బంది అంతా సమిష్టి కృషితో, సమన్వయంతో పనిచేయటం వలన బొబ్బిలి నియోజక వర్గం సార్వత్రిక ఎన్నికల నిర్వహణ విజయవంతం చేయగలిగామని బొబ్బిలి ఆర్ డి ఓ మరియు రిటర్నింగ్ ఆఫీసర్ ఏ సాయి శ్రీ అన్నారు.శుక్రవారం సాయంత్రం శ్రీ సూర్య రెసిడెన్సీ నందు బొబ్బిలి నియోజక పరిధిలో ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వహించిన అధికారులను సిబ్బందిని, మాస్టర్ ట్రైనర్లను అభినందించి సత్కరించే కార్యక్రమాన్నిఆర్ డి ఓ సాయి శ్రీ నిర్వహించారు. ఈసందర్భం ఆమె మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ ప్రతి దశలోనూ ప్రత్యేకంగా పోలింగ్ నిర్వహణ, కౌంటింగ్ నిర్వహణ లో ఎలాంటి సమస్యలు లేకుండా సిబ్బంది సమర్థవంతంగా సేవలు అందించారన్నారు. సెక్టోరియల్ అధికారులు, బి ఎల్ ఓ లు, ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం, రెవెన్యూ అధికారులు , రెవెన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది,ఏ ఎల్ ఎం టి లు అందించిన సహకారాం తో ప్రశాంత ఎన్నికల నిర్వహణ సాధ్యమైనదని అన్నారు. ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసిన బొబ్బిలి డిఎస్పి శ్రీనివాసరావు మాట్లాడుతూ సమన్వయంతోనే ఎన్నికల నిర్వహణలో విజయవంతం అయ్యామని ప్రత్యేకించి రిటర్నింగ్ అధికారిణి నిబద్ధత, సమయ స్ఫూర్తి, సమన్వయం, ఎన్నికల కమిషన్ సూచనలు ఖచ్చితంగా పాటించటంతో ఎలాంటి సమస్యలు లేకుండా ఎన్నికలు నిర్వహించుకోగలిగామన్నారు. ముందుగా బొబ్బిలి రోటరీ క్లబ్ ప్రతినిధులు జెసి రాజు, తూముల కార్తిక్, శ్రీనివాసన్, ప్రవీణ్ కుమార్ లు ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించి నందుకు కాను అర్ డి ఓ సాయిశ్రీని, బొబ్బిలి డి ఎస్ పి శ్రీనివాసరావు ను ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందించారు, అనంతరం అర్‌డిఓ, డిఎస్‌పి, మున్సిపల్ కమీషనర్ తహసీల్దార్ లు చేతుల మీదుగా ఎన్నికలవిధులను సమర్థవంతంగా నిర్వహించిన సహాయ రిటర్నింగ్ అధికారులకు, ఉప తాసిల్దార్లకు, సహాయ గణాంక అధికారులకు, సెక్టోరియల్ అధికారులకు, ఏఎల్ఎంటి, బిఎల్ఓ తదితర సిబ్బందిని అభినందించి వారికి ప్రోత్సాహక బహుమతులు ,ప్రసంసాపత్రాలు అందించారు. కార్యక్రమాన్ని మాస్టర్ ట్రైనీ జెసి రాజు, ఏఎస్ఓ సురేష్‌కుమార్ నిర్వహించగా తహశీల్దార్లు త్రినాథ రావు నాయుడు,సులోచనా రాణి, రాజారావు, రాజ్య లక్ష్మీ, మున్సిపల్ కమీషనర్ ఎల్ రామ లక్ష్మీ, చీఫ్ సర్వేయర్ రవి శంకర్, బొబ్బిలి ఎం పి డిఓ రవికుమార్, డిటి లు సాయికృష్ణ, చిన్నారావు, సుబ్బారావు, అర్ఐ కళ్యాణ్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బేబీ నాయన జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం జయప్రదం చేయండి

విశాలాంధ్ర-బొబ్బిలి : ఈనెల 24న ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కే కే రంగారావు (బేబినాయన) జన్మదిన వేడుకలు సందర్భంగా అవేర్ ఫౌండేషన్ మరియు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రాజా ప్యాలెస్ కోట దర్బార్ మహల్ లో రక్తదాన శిబిరం ఏర్పాటు జరుగుతుందని రోటరీ క్లబ్ అధ్యక్షు లు జేసీ రాజు, మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు గెంబలి శ్రీనివాసరావు లు తెలిపారు. టిడిపి జనసేన బిజెపికార్యకర్తలు, అభిమానులు, పాల్గొని రక్తదాన శిబిరం విజయవంతం చేయాలని కోరారు.

మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి వన్‌టౌన్ బి.వెంకటరావు



విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : మాదక ద్రవ్యాల వలన కలిగే దుష్ప్రభావాలను ప్రజలకు, యువతకు వివరించి వారిని మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా చేసేందుకు వన్ టౌన్ పోలీసులు చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్పీ ఎం.దీపిక ఆదేశాలతో వన్ టౌన్ సిఐ బి.వెంకటరావు ఆధ్వర్యంలో వన్ టౌన్ ఎస్సై లు నరేష్, నవీన్ పడాల్ మహారాజా, ఆదిత్య డిగ్రీ కళాశాలను సందర్శించి, విద్యార్థులతో మమేకమయ్యారు. విద్యార్థులకు మత్తు కలిగించే గంజాయి, డ్రగ్స్, హెరాన్, గుట్కా ఖైనీలను వినియోగించి, జీవితాలను నాశనం చేసుకోవద్దని కోరారు. ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకొని లక్ష్య సాధనకు కృషి చేయాలని కోరారు. అనంతరం, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటామని ఈ ప్రమాణం చేయించారు.

కళా కృషితో తోటపల్లి లైనింగ్ పనులు మొదలు...



విశాలాంధ్ర-వంగర: తెలుగు దేశం సీనియర్ నాయకులు,శాసన సభ్యులు కళాకృషితో తోటపల్లి పనులకు మోక్షం కలుగుతుంది. నాడు ఉనుకూరు, రాజాం నియోజక వర్గంశాసన సభ్యునిగా, మంత్రిగా పనిచేసిన,ప్రస్తుత చీపురుపల్లి శాసన సభ్యునిగా శుక్రవారం శాసన సభలో ప్రమాణస్వీకారం చేసి సందర్భంగా మాట్లాడిన కిమిడి కళావెంకట రావు తోటపల్లి పనులు పూర్తి చేయించటానికి హామీ ఇచ్చారు. ఈ హామీమేరకు తోటపల్లి కుడి, ఎడమ కాల్వలలైనింగ్ తదితర అభివృద్ధిపనులకు కంకణం కట్టుకున్నారని ఆయకట్టు రైతులు సంబరాలు చేసుకొంటున్నారు.గతఅరేడేళ్ళుగా తోట పల్లి పనులు నత్త నడక గా జరుగుతున్నయన్న విమర్శలు అనేకం. ప్రస్తుతం అధికారం చేపట్టటం, 2018-19 నాడు టీడీపీ ప్రభుత్వహయాంలో నాటిమంత్రి,నేడు ఎంఎల్ ఎ కిమిడికళావెంకటరావుకృషితో ఈ పనులకు నాడురూ.193 కోట్ల రూపాయలు మంజూరు చేయించటం,వెంటనే పనులు మొదలైన సంగతి తెలిసిందే. తోటపల్లి కుడి, ఎడమ కాల్వలలైనింగ్ పనులు గతంలో తెలుగుదేశం ప్రభుత్వం చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు ప్రస్తుతం అధికారం చేపట్టటం, 2018-19 నాడు టీడీపీ ప్రభుత్వహయాంలో నాటిమంత్రి, నేడు ఎంఎల్ఎ కిమిడి కళావెంకటరావు కృషితో ఈ పనులకు నాడురూ.193 కోట్లరూపాయలు మంజూరు చేయించటం, వెంటనే పనులు మొదలైన సంగతి తెలిసిందే. తోటపల్లి కుడి, ఎడమ కాల్వలలైనింగ్ పనులుగతంలోతెలుగుదేశం ప్రభుత్వం చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే మొదలుపెట్టన విషయం తెలిసిందే.మరలా టీడీప్రభుత్వం అధికారం చేపట్టటం,కిమిడి శాసన సభ్యునిగా అసెంబ్లీ సమావేశ మందిరంలో శాసన సభ్యునిగా ప్రమాణ స్వీకారోత్సవంలో తోటపల్లి పనులు పూర్తి చేయనున్నట్లు తెలిపిననేపథ్యంలో,ఈ ఖరీఫ్ అనంతరం తోటపల్లి కుడి, ఎడమ కాల్వల లైనింగ్ తదితర పనులుమొదలు కానున్నాయని తెలిసింది. సీఎంగా చంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపట్టినందున మొత్తం తోటపల్లి ఆయకట్టు రైతుల్లో ఆశలు మొదలయ్యాయి. గత జూలై లో అప్పటివరకూ చేసిన కాల్వల లైనింగ్పనులు బిల్లులు చెల్లించనికారణంగా పనుల ను కాంట్రాక్టర్ అర్థాంతరంగా నిలిపి వేసిన సంగతి విధితమే. అప్పట్లో తోటపల్లికుడి, ఎడమకాల్వల లైనింగ్ పనులుకొంతవరకూ పూర్తయన్నవిషయం తెలిసిందే. అనంతరం వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతను అప్పటివరకూ చేసిన కుడి, ఎడమప్రధాన కాల్వల లైనింగ్ పనులకు కొన్నేళ్ళు వరకూ బిల్లులు చెల్లించని కారణంగా పనులు నిలిచిపోయాయి. అధికార వైసీపీ పాలకొండ,రాజాం అధికార వైసీపీ శాసన సభ్యులు ఈ సమస్యను ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లటంతోఅప్పటివరకూ అయినటువంటి పనులకు బిల్లుచెల్లింపులు చేపట్టటంతో,మరలాకాంట్రాక్టర్ లైనింగ్ తదితర పనులుమొదలు పెట్టారు. గత జులై నుంచి సంవత్సరకాలంగా బిల్లులు చెల్లించని కారణంగా ఏడాది కాలంగా కాంట్రాక్టర్ కు పనులను నిలిపివేసినన సంగతితెలిసిందే.

జగన్నాథుడికి జ్యేష్ఠాభిషేకం

విశాలాంధ్ర-డెంకాడ: డెంకాడ గుణుపూర్ గ్రామంలో ఉన్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో జేష్ఠ పౌర్ణమి సందర్భంగా దేవాలయంలో వేంచేసి ఉన్న సుభద్రా బలభద్రాసమేతుడైన జగన్నాథ స్వామికి మరియు విశేషంగా శనివారం కలవడంతో శ్రీనివాస ఉత్సవమూర్తి విగ్రహాలకు జ్యేష్ఠాభిషేకాన్ని దేవాలయ మండపంలో నిర్వహించారు అభిషేక అనంతరం పుష్పాలతో తులసీదళాలతో అర్చనలు జరిపారు భక్తులు పాల్గొని స్వామివారిని అనుగ్రహాన్ని పొందారు ఈ విధంగా జేష్టభిషేకాన్ని పూర్తి చేశారు.

వీటి అగ్రహారం పాఠశాలలో యోగా దినోత్సవం

విశాలాంధ్ర-విజయనగరం రూరల్: జిల్లాలో వీటి అగ్రహారం పాఠశాల నందు శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం నందు ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మహిళాభివృద్ధి మరియు శిశు సం క్షేమ శాఖ తరపున నోడల్ ఆఫీసర్ విజయ కుమారి , ప్రసన్న, సిడిపిఓ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో పిల్లలకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది.

ప్రమాణస్వీకారం చేసిన ఎమ్మెల్యేలకు శుభాకాంక్షలు



విశాలాంధ్ర-డెంకాడ: నూతనంగా ఎన్నికైన ఉమ్మడి విజయనగరం జిల్లా విజయనగరం పార్లమెంట్ నుండి.. ఎన్డీఏ కూటమి అభ్యర్థులుగా గెలిచి శు క్రవారం అసెంబ్లీలో ప్రమాణస్వీకారం స్వీకారం చేసిన మన ఎమ్మెల్యేలు గుమ్మిడి సంధ్యారాణి కొండపల్లి శ్రీనివాస్ కిమిడి కళావెంకట్రావు లోకం నాగ మాధవి రంగారావు (బేబీ నాయన) పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు కోళ్ల లలిత కుమారి కోండ్రు మురళి ఎన్ ఈశ్వరరావు (ఎన్ ఈ ఆర్) కి, తోయక జగదీశ్వరి బోనెల విజయచంద్ర శుభాకాంక్షలు. తెలిపిన నెల్లిమర్ల నియోజకవర్గం టిడిపి సీనియర్ నాయకులు కంది చంద్రశేఖర రావు. తదితరులు పాల్గొన్నారు.

సహిత విద్యా కార్యక్రమంలో భాగంగా గృహ సందర్శన

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో శనివారం ఈ సహిత విద్యా కార్యక్రమంలో భాగంగా హోం బేస్డ్ ఎడ్యుకేషన్ లో భాగంగా నందిగాం గ్రామంనకు చెందిన ఆర్. ప్రకాష్ బి9వ క్లాస్ ఇంటికి వెళ్లి గృహ సందర్శన చేయడం జరిగింది. దీనిలో భాగంగా విద్యార్థి శారీరిక, మానసిక, భౌద్ధిక కౌశలాలు అభివృద్ధిని పరిశీలించడం జరిగింది. విద్యార్థి శారీరికంగా ఆరోగ్యంగా ఉన్నట్లుగా గ్రహించడమైనది.భౌద్ధికంగా ఆలోచనా శక్తి కూడా పెరుగుదల జరిగినట్లుగా గ్రహించడమైనది. తల్లిదండ్రులతో విద్యార్థి శారీరిక మానసిక ఆరోగ్యం గూర్చి చర్చించడం జరిగింది. గతం కంటే కొంత మెరుగుదల ఉన్నట్లుగా తెలియ జేసి సహిత విద్యా విభాగం ద్వారా అందుతున్న సేవలు పట్ల సంతృప్తి వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో సహిత విద్యా విభాగం టీచర్ ఏ.సూర్యా రావు, తల్లిదండ్రులు పాల్గొన్నారు అని ఎం ఈ ఓ జే.తిర్థాధరావు విలేకర్ల తో తెలిపారు.

భార్యను చంపిన భర్త అరెస్ట్

విశాలాంధ్ర-గజపతినగరం: తాళి కట్టిన భార్యను యూట్యూబ్ సమాచారం ప్రకారం భార్యను హత్య చేసిన భర్తకు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించనున్నట్లు బొబ్బిలి డిఎస్పి ఈ శ్రీనివాసరావు చెప్పారు శనివారం సాయంత్రం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో విలేకరుల సమావేశంలో అర్చక సంబంధించిన వివరాలను తెలిపారు మండలంలోని బంగారమ్మ పేటకు చెందిన అనూషకు అదే గ్రామానికి చెందిన మక్కా రాజేష్ తో వివాహం జరిగింది అనూష తో జగదీష్ కు చదువుకున్న స్థాయి నుండి పరిచయం ఏర్పడింది అయితే నేను నిన్ను ప్రేమిస్తున్నాను పెళ్లి చేసుకోవాలని ఒప్పించడంతో వివాహం చేసుకున్నారు వివాహం జరిగిన భార్య పట్ల అనుమానంతో యూట్యూబ్ ద్వారా పథకం వేశాడు సెలవుపై ఇంటికి వచ్చానని మరల బెంగళూరు వెళ్లాలని తనతో రమ్మని విజయనగరం మూడు రోజులు లాడ్జిలో ఉండి అనంతరం ఈనెల 16న బంగారంపేట గ్రామంలో వారాల పండుగ కావున ఇంటికి చేరుకున్నారు రాత్రికి వారి మధ్య మాట పెరిగి అనూష ఇంటి సమీపంలో పురిపాకలో నైలాన్ తాడుతో ఉరివేసి హత్య చేశాడు గుర్తులు తెలియకుండా రుద్ది అనుమానాలు లేకుండా చేశాడు భార్య మృతి చెందిన శవపంచినామా నిమిత్తం అంత్యక్రియలకు కూడా రాకపోవడంతో పోలీసులకు అనుమానం వచ్చి సెల్ఫోన్ సిగ్నల్ ఆధారంగా పరిసర ప్రాంతాల్లో గుర్తించి భూదేవి పేట గ్రామ సమీపంలో అదుపు లోకి తీసుకొని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించి నట్లు తెలిపారు ఈ ఇన్వెస్టిగేషన్లో గజపతినగరం సీఐ ఎన్ వి ప్రభాకర్ ఎస్సై యు మహేష్ సిబ్బంది రాంబాబు మురళి ఈ కేసును అతి కొద్ది రోజుల్లో చేదించినందుకు సిబ్బందిని అభినందించారు.

ఆర్టీసీ డిపో గ్యారేజీలో పనిచేస్తున్నతాత్కాలిక ఉద్యోగులకు నోటీసు ఇవ్వకుండా బదిలీ అన్యాయం

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.సురేష్

విశాలాంధ్ర-శృంగవరపు కోట : ఎస్.కోట ఆర్టీసీ డిపో గ్యారేజ్ విభాగంలో పనిచేస్తున్న నరేష్, పోలి నాయుడు అనే తాత్కాలిక ఉద్యోగులకు ఇక్కడ పనిలేదని చెప్పి ఆర్టీసీ డిపో మేనేజర్ రమేష్ బదిలీ చేయడం లేదా తొలగించడం అన్యాయమని సిఐటియు జిల్లా ప్రధనకార్యదర్శి కె.సురేష్ అన్నారు. డిపో గ్యారేజ్ లో పనిచేస్తున్న ఉద్యోగులు నరేష్, పోలినాయుడులకు మద్దతుగా సిటు నాయకులు శనివారం ఆర్టీసీ డిపో ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ సర్క్యులర్ ప్రాతిపదికన జీతాలు ఇవ్వాలని, అలాగే సెలవులు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని అడిగినందుకు కక్షపూరితంగా కార్మికులను వేధింపులకు గురిచేయడం తగదన్నారు. ఇక నిబంధనలు అడిగిన ఉద్యోగులను తొలగిస్తాం లేదా విజయనగరం ట్రాన్స్ఫర్ చేస్తామని భయపెట్టడం అన్యాయమని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై డిపో మేనేజర్ రమేష్ ని కలిసి వినతిపత్రం ఇవ్వడానికి ప్రయత్నం చేసే కనీస అవకాశం ఇవ్వక పోవడాన్ని తప్పుబట్టారు. గతంలో నాలుగు బస్సులకు ఒక మెకానికల్ వర్కర్, హెల్పర్ పనిచేస్తే ఇప్పుడు ఆరు బస్సులకు ఒక వర్కరుని పెట్టి పని ఒత్తిడి చేస్తున్నారన్నారు. ఇది అన్యాయం అన్నందుకు ఉద్యోగులను భయపెట్టి తొలగిస్తామని చెప్తున్నారు. రాష్ట్రంలో ఎక్కడ కూడా ఇటువంటి పరిస్థితి లేదు. ఇది చాలా అన్యాయం అని మండిపడ్డారు. ఈ నిరసన కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ ముత్యాలు, వర్కర్స్ నరేష్, పోలినాయుడు, నాగరాజు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.ఎం.నాయుడు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.ఎం.నాయుడు అన్నారు. ఈ మేరకు నగరంలోని వివిధ ప్రాంతాలలో పరిసరాల పరిశుభ్రత పై క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ధక్కిన వీధి, బింగి వీధి తదితర ప్రాంతాల్లో పర్యటించి అపరిశుభ్ర వాతావరణంలో ఉన్న ప్రాంతాలను చూసి సిబ్బంది పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడే ఉన్న అల్పాహార దుకాణం వద్ద సదరు వ్యాపారస్తులు ప్లాస్టిక్ కవర్లతో, చెత్తాచెదారాలతో పరిసరాలను అపరిశుభ్రంగా తయారు చేయడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. వ్యాపారస్తులను పిలిచి అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ సంచులు, క్యారీ బ్యాగులు వంటివి వినియోగిస్తే అపరాధ రుసుం వసూలు చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీపీఎం పాఠశాల, బింగి వీధి, ధకిన వీధి ప్రాంతాల్లో పర్యటించామని అయితే పాఠశాలల పరిసరాలలో పరిశుభ్ర వాతావరణం ఉండాలని అన్నారు. అలాగే వీధులలో కూడా పర్యావరణానికి విఘాతం కలిగించిన వారి పట్ల చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు సమిష్టి కృషి అవసరమని అన్నారు.

మడ్డువలస అంబేద్కర్ గురుకులంలో 6-9తరగతిలలో సీట్లకై దరఖాస్తులాహ్వానం

ప్రిన్సిపాల్ పద్మావతి

విశాలాంధ్ర-వంగర : మండలంలో మడ్డువలస అంబేద్కర్ గురుకుల కాలేజీ లో 6 నుంచి 9 తరగతిలో మిగులు సీట్లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ పి. పద్మావతి తెలిపారు.ఈ నాలుగు తరగతుల సీట్లు ఖాళీలున్నాయన్నారు.ఈ సీట్లు భర్తీకి అర్హులైన విద్యార్థులు నుండి ఈనెల 25 లోగా విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని ఆమె కోరారు. దరఖాస్తులు చేసుకొన్న వారికి పరీక్ష ఉంటుందని పరీక్షల్లో అర్హత సాధించిన వారికే ఈ కళాశాలలో సీటుఇవ్వగలమని తెలిపారు. ముందుగా దరఖాస్తు చేసుకొనేటపుడు ఎగ్జామ్ కోసం విద్యార్థులు తమ యొక్క ఆధార్ కార్డు జిరాక్స్ ను పాఠశాలకు సమర్పించవలసి ఉంటుందన్నారు. పాఠశాలలో 29న ప్రవేశ పరీక్ష నిర్వహించి ప్రతిభ ఆధారంగా సీటు కేటాయిస్తామన్నారు. పరీక్షకుసీటు కోసం దరఖాస్తు చేసుకునే విద్యార్థులు పరీక్ష వ్రాసే వారు ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు మడ్డువలస అంబేద్కర్ గురుకులంలో నిర్వహించటం జరుగుతుందన్నారు.

దండుగోపాలపురంలో విత్తనాలు పంపిణి

విశాలాంధ్ర- సంత బొమ్మాళి: సంతబొమ్మాళి మండలం దండు గోపాలపురం సచివాల యంలో రైతులుకు విత్తనాలు పంపిణి చేశారు. దండుగోపాలపురం, చెట్లతాండ్ర, ఆరికవలస గ్రామానికి చెందిన రైతులకు సబ్సిడీపై విత్తనాలు అందించారు. ఈ కార్యక్రమంలో చెట్లతాండ్ర సర్పంచ్ పంగ అసిరినాయుడు, ఆరికవలస సర్పంచ్ గున్న దండాశి, దండుగోపాలపురం మాజీ సర్పంచ్ ఆరంగి వసంతరావు, సంతబొమ్మాళి మండలం ఐటీడీపి అధ్యక్షులు బెండి.అరుణ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి ఆరంగి మధు, అగ్రికల్చర్ అసిస్టెంట్ ఆనంద్ పలువురు రైతులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు కిట్లు, పుస్తకాలు పంపిణీ

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో శనివారం అరసబలగ గ్రామ పంచాయితీ లో ఎం పిపి స్కూల్ లో సర్పంచ్ కొరగంజి సాయిరాం చేతుల మీదుగా స్టూడెంట్స్ కిట్స్ మరియు పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది అని విలేకర్ల తో బి సి సాధికార అధ్యక్షులు కొరగంజి సాయిరాం విలేకర్ల తో మాట్లాడుతూ తెలిపారు.

ప్రైవేట్ విద్యా సంస్థలలో పని చేస్తున్న ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

విశాలాంధ్ర-బొబ్బిలి: ప్రైవేట్ విద్యా సంస్థలలో పని చేస్తున్న టీచింగ్, నాన్ టీచింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు పి.శంకరరావు డిమాండ్ చేశారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రైవేట్ విద్యా సంస్థలలో పని చేస్తున్న ఉద్యోగులకు భద్రత లేకపోవడంతో నచ్చినప్పుడు యాజమాన్యాలు తొలగిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్ల నుంచి విద్యా సంస్థలను నమ్ముకుని పని చేసి కుటుంబాలను పోషిస్తున్న వారిని అర్ధాంతరంగా తొలగిస్తే వారి కుటుంబాలు రోడ్డును పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగులకు పిఎఫ్, ఇఎస్ఐ, గ్రాడ్యుటీ సౌకర్యం కల్పించాలని, ప్రైవేట్ విద్యా సంస్థలలో కార్మిక చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక శాఖాధికారులు స్పందించి కార్మిక చట్టాలు అమలయ్యేలా చూడాలని కోరారు. ఆయనతో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు యుగంధర్ ఉన్నారు.

నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గానికి అభినందనలు తెలిపిన అట్టాడ

విశాలాంధ్ర -సంతబొమ్మాళి: సంతబొమ్మాళి మండల నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ధూపాన గౌరీ శంకర్ రెడ్డి కార్యవర్గానికి సంత బొమ్మాళి మండలం మాజీ పిఎసిఎస్ అధ్యక్షుడు అట్టాడ రాంప్రసాద్ అభినందనలు తెలియజేశారు. ఈ మేరకు శనివారం నాడు తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నూతన అధ్యక్షుని కార్యవర్గాన్ని అభినందించారు. ఈ సందర్భంగా రాంప్రసాద్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష పాత్ర పోషిస్తూ నాయకుల్ని తప్పుల్ని ఎత్తిచూపుతో ఉన్నత నాయకులుగా తీర్చిదిద్దేది మీడియా అంటూ తెలిపారు. మీడియాలో వచ్చిన ప్రతికూల వార్తలను విశ్లేషించుకొని చక్కదిద్దుకుంటేనే రాజకీయ నాయకుల మనుగడ సాధ్యమవుతుందంటూ తెలిపారు. సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు ఏవి నిజం ఏది అబద్దమో తెలుసుకోలేని పరిస్థితి నేడు ఉందని అసహనం వ్యక్తం చేశారు. అయినప్పటికీ పత్రికల్లో వచ్చే వార్తలు మాత్రం విశ్వసనీయతకు అర్థం పడుతుందని అందుకే ఈరోజుకు మీడియాకు ఆదరణ తగ్గలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ కోట రాము రెడ్డి తో పాటు మండల విలేకరులు కూడా పాల్గొన్నారు.

చెత్తతో సంపదను సృష్టించాలి : డిఎల్‌పిఓ రమణ

విశాలాంధ్ర -మెళియాపుట్టి: చెత్తతో సంపదను సృష్టించాలని టెక్కలి డివిజన్ డి.ఎల్.పి.ఓ ఐవీ రమణ అన్నారు. శనివారం మండలంలోని పెద్దపద్మాపురం గ్రామంలో సంపద సృష్టి కేంద్రంలో నున్న తొట్టెలలో తయారవుతున్న వర్మీకంపోస్టు సేంద్రియ ఎరువును ఆయన పరిశీలించారు. గ్రామ పంచాయతీ పరిధిలోని చెత్తను సేకరించే సిబ్బంది తడి, పొడి చెత్తగా వేరు చేసే ప్రక్రియలో జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ సంపద సృష్టి కేంద్రాల తొట్టెల్లో తడి చెత్త కుళ్ళబెట్టి వానపాములు వదిలి వర్మీ కంపోస్ట్ తయారు చేసుకోవాలన్నారు. అనంతరం షెడ్డు నిర్వాహణకు సంబంధించి సూచనలందించారు. తదుపరి గ్రామంలో గల పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించారు. ఈ సందర్శనలో ఆయనతో పాటు పంచాయతీ విస్తరణధికారినీ తారకేశ్వరి, పంచాయతీ కార్యదర్శి సీ హెచ్ అప్పారావు, సర్పంచ్ ప్రతినిధి శ్రీధర్, సిబ్బంది, గ్రామస్తులు తదితరులున్నారు. ..

టీడీపీ కొత్తూరు గ్రామ అధ్యక్షుడు మృతి

విశాలాంధ్ర -శృంగవరపుకోట : తెలుగుదేశం పార్టీ కొత్తూరు గ్రామ అధ్యక్షుడు, విశాఖ పాల డెయిరీ కార్యదర్శి గోకేడ సత్యనారాయణ శనివారం సాయంత్రం ఆకస్మికంగా మృతి చెందారు. ఈయన మృతి పట్ల టీడీపీ మండల అధ్యక్ష, కార్యదర్శి జీఎస్ నాయుడు, జుత్తాడ రామసత్యం, పలువురు నాయకులు, కార్యకర్తలు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

సిపిఎం పాఠశాల కరస్పాండెంట్ రత్న కుమారిని విధులు నుండి తొలగించాలి

సిపిఎం సంఘ నాయకులు డిమాండ్

విశాలాంధ్ర-బొబ్బిలి: స్థానిక సిపిఎం పాఠశాలలో కరస్పాండెంట్ గా విధులు నిర్వహిస్తున్న రత్నకుమారి పాఠశాల నిర్వహణ సక్రమంగా నిర్వహించకుండా 2024లో పాఠశాలను రెన్యువల్స్ చేయకుండా పాఠశాల ను వేరే చోటుకు తరలించడానికి ప్రయత్నం చేస్తూ విద్యార్థులు భవిష్యత్తు ను అంధకారం చేయడానికి సన్నాహాలు చేస్తున్నారని సిపిఎం సంస్థ సంఘ నాయకులు జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడారు.పాఠశాల ఆస్తులను అమ్మకాలు చేయడానికి సిపిఎం పాఠశాల కరస్పాండెంట్ రత్నకుమారి ప్రయత్నం చేస్తున్నారని తక్షణమే జిల్లా అధికారులు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు వాస్తవ దూరం

విశాలాంధ్ర-విజయనగరం: విజయనగరం కేంద్రంగా రాష్ట్ర ప్రభుత్వ పింఛనుదారుల సంఘం విజయనగరం జిల్లా రిజిస్టర్ నెంబర్ 737/76లో గుర్తింపు పొంది ప్రస్తుతవ రెండున్నర దశాబ్దాలు దాటి పెద్దింటి అప్పారావు అధ్యక్షతన కొనసాగుతోందనీ, ఇందుకు భిన్నంగా సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు వాస్తవ దూరమని ఆ సంఘ జిల్లా కార్యదర్శి జి.నారాయణ, పట్టణ అధ్యక్షులు వడ్డాది సూర్యనారాయణ, పట్టణ కార్యదర్శి సి.హెచ్ .త్రినాధ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.

విద్యాహక్కు చట్ట నిబంధనలకు వ్యతిరేకంగా పుస్తకాలు అమ్ముతున్న సురేష్ స్కూల్ బుక్స్ సీజ్

విశాలాంధ్ర-బొబ్బిలి: స్థానిక వాటర్ ట్యాంక్ జంక్షన్ వద్ద ఉన్న సురేష్ స్కూల్ పక్కనే వీకేఎంఎల్ బుక్స్ అని పేరు పెట్టి బుక్స్ విక్రయిస్తున్నారు ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ విద్యార్థి జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయికిరణ్ యాదవ్ మాట్లాడుతూ విద్యా హక్కు చట్ట నిబంధనలకు వ్యతిరేకంగా పుస్తకాలను విక్రయిస్తున్న సురేష్ స్కూల్ వద్ద విద్యాశాఖ అధికారులతో పాటు వెళ్లి తనిఖీలు చేసినచో సురేష్ స్కూల్ పేరున ఉన్న పుస్తకాలు అక్కడ విక్రయించడం జరుగుతుంది. వెంటనే విద్యాశాఖ అధికారులు ఆంధ్రప్రదేశ్ విద్యార్థి జేఏసీ నాయకుల డిమాండ్ మేరకు తక్షణమే సీజ్ చేశారు. సోమవారం తగిన దర్యాప్తు చేసి సదర్ స్కూల్ పైన చర్యలు తీసుకుంటామని డిప్యూటీ డీఈవో ఫోన్ ద్వారా తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వెంకటరమణ పట్నాయక్ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

ఎస్ఎస్ ఛానల్ కు మరమ్మతులు జరిగేనా?

విశాలాంధ్ర-వంగర: మండలంలో వేలాది ఎకరాలపంట పొలాలకు సాగు నీరు అందించనున్న సువర్ణముఖీ ఛానల్ కు గత కొన్నేళ్లుగా పూర్తిగా మరమ్మతులు లేకపోవటంతో పూర్తిగా ప్రధాన కాల్వ,ఓపెన్ హెడ్, నదిలో గోడ పూర్తిగా కనిపించకుండా పోయాయి. దీంతో కాల్వ కనిపించక దారుణంగా ఆకారాలు కనిపించటంలేదు.దీంతో కాల్వను పట్టించుకోవటం లేదన్న ఆరోపణలున్నాయి. నీటివనరులు అందుబాటులో లేక ఎన్నో జిల్లాల్లో రైతులుఎన్నో ఇబ్బందులుపడుతున్నారు. ఈ మండలంనకు సంబంధించి ఉన్నటువంటి నీటి వనరులు అందుబాటులోఉన్నప్పటికీ, ఇక్కడ ప్రజాప్రతినిధులు,గతప్రభుత్వాలు పట్టించుకోక పోవటంతో, ఎస్ఎస్ ఛానల్ కు మరమ్మతులు చేపట్టక పోవటంతో సుమారుగా 2800 ఎకరాల కు సాగు నీరు అందించనున్నసువర్ణ ముఖీ ఛానల్ వ్యార్థంగా గత కొన్నేళ్లుగా ఈ కాల్వల వ్యర్థంగా ఈ ఇక్కడ కొండచా, కొప్పర, కే.కొత్తవలస, కొట్టిశ,లక్ష్మింపేటతోటపల్లి కుడి కాల్వ శివారు గ్రామాలైన మద్దివలస, ఎం.సీతారాంపురం,కొట్టిశ, లక్షింపేట, శివ్వాం వంగర తదితరగ్రామాల్లో గలసుమారుగా 2800 ఎకరాల కు సాగు నీరు అందించనున్నసువర్ణ ముఖీ ఛానల్ వ్యార్థంగా గత కొన్నేళ్లుగా ఈ కాల్వల వ్యర్థంగా ఈ ఇక్కడకొండచా, కొప్పర,కే.కొత్తవలస, కొట్టిశ,లక్ష్మింపేట తోటపల్లి కుడి కాల్వ శివారు గ్రామాలైన మద్దివలస, ఎం.సీతారాంపురం, కొట్టిశ, లక్షింపేట,శివ్వాంవంగర తదితరగ్రామాల్లో గల ఆయకట్టు పంటపొలాలకు సాగునీరు సరఫరా చేస్తుండేది.గతకొన్నేళ్లుగా సువర్ణముఖీ ఓపెన్ హెడ్ ఛానల్,ఓపెన్ హెడ్ తదితర వాటిని సువర్ణ ముఖీ నది ఉప్పొంగి ఉధృతంగా నీరు వచ్చి వీటిని కొట్టుకుపోయింది. ఓపెన్ హెడ్ పాడవ్వగా,నదిలో ఉన్నటువంటి నీరు ఛానల్ ల్లోకి ప్రవేశించేందుకునదిలో నాడు నిర్మించిన గోడ కొట్టుకుపోవటంవల్ల ఈ ఓపెన్ హెడ్ ఛానల్ నుండినీరుపంట పొలాల కు సరఫరా నిలిచి పోయింది.దీంతోఛానల్ పై ఆధార వద్ద కొండచాకరాపల్లి,కొప్పర,కొత్తవలస,మన్యం జిల్లా గరుగు బిల్లి మండలంలో గల గౌరీపురం, కొట్టిశ,లక్ష్మింపేట, తదితర గ్రామాలకు సంబందిన 2800 ఎకరాలపై చిలుక పంటపొలాలకు కాల్వద్వారా నీరు అందటం లేదు.దీంతో ఈ గ్రామాల వారు సాగు నీరు కు తీవ్ర ఇబ్బందులకుగురవుతువచ్చారు. కొన్నాళ్ళు తదుపరి తోటపల్లి కుడి కాల్వ నుండి నీరందించాలనీఅప్పట్లో ప్రజా ప్రతినిదులు సిఫార్సు మేరకుఅధికారులు చర్యలు తీసుకొన్నారు. దీనిద్వారా ఎస్, ఎస్ ఛానల్ ఆయ కట్టు గ్రామాలకుతోటపల్లి ఆయకట్టు పొలాలకు నీరంది, చివారురోజుల్లో ఈఛానల్ ఆయకట్టు గ్రామాలకు సాగు నీరు అందుతుందేతప్ప,తోటపల్లి కుడికాల్వద్వారా నీరువిడిచిపెట్టిన నెలలు తరబడితే తప్పసాగు నీరుఅందదని ఆయకట్టు రైతులు తెలిపారు. ప్రస్తుతం సువర్ణ ముఖీఓపెన్ హెడ్ ప్రధాన కాల్వ మొత్తం పూర్తిగాచెట్లు, చేమలు,తో పూర్తిగా నిండిపోయి కాల్వ ఆకారంకనిపించటం లేదు.కాల్వమొత్తం ఎక్కడ చూసినా చెట్లుతోనే దర్శన మిస్తుంది. నాడు ఉనుకూరునియోజక వర్గ శాసన సభ్యులు, ప్రస్తుత చీపురు పల్లి ఎం ఎల్ ఏ, నాటి మంత్రికిమిడి కళావెంకటరావు చొరవతో ఈ ఛానల్ ఓపెన్ హెడ్ ను కొత్తగా సువర్ణముఖీ నది వద్ద ఓపెన్ హెడ్ కాల్వకు నదిలోనుంచి నీరు ప్రవేశించేందుకు గోడ నిర్మించారు.వీటి నిర్మాణం వల్ల కొన్నేళ్ళు పంట పొలాలకు సాగు నీరు సక్రమంగా అందుతుండేది.కొన్నాళ్ళు తరువాత ను సువర్ణ ముఖీ నదిపొంగటం వల్ల నదిలో నిర్మించిన గోడ, కొట్టుకుపోవటం,ఓపెన్ హెడ్ పూర్తిగాపాడవ్వటం తో, నాటినుండి నేటివరకూ సాగు నీరు కోసం రైతులుఇంబ్బందులు పడకతప్పటంలేదు. ప్రస్తుతం టీడీపీ గవర్నమెంట్ లో ప్రజాప్రతినిధులు కల్పించుకొని సువర్ణ ముఖీ ఓపెన్ హెడ్ ఛానల్ కుఅవసరమైన మరమ్మతులు చేపిస్తే ఆయక ట్టు రైతులకు సాగు నీటి ఇబ్బందులు ఉండవని రైతులు కోరుతున్నారు. లేనిఎ డల సాగు నీటి కష్టాలు ఈ గ్రామాలకే కాకుండా మరికొన్ని గ్రామాలకు సాగునీటి కష్టాలు తప్పవని చెప్పక తప్పదు.